batukammanews.com
TEL/2019/78873
# బతుకమ్మ
తాజా వార్తల సద్దిమూట
28 సెప్టెంబర్ 2026
సోమవారం

## బద్దం గంగారంను పరామర్శించిన ఎంపీ ధర్మపురి అరవింద్

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ గారు భీమ్‌గల్ మండలంలోని చెంగల్ గ్రామానికి చెందిన బద్దం గంగారం గారిని పరామర్శించారు.

– భీమ్‌గల్, బతుకమ్మ


5 లో

### ఓట్ చోరి కా నహి...
## రాహుల్ కి ఆకల్ చోరికా

- ప్రజాస్వామ్య బద్ధమైన స్వతంత్ర సంస్థలో భిన్న అభిప్రాయాలు ఉంటాయి
- నిరంకుశం కారణంగా కాంగ్రెస్‌లో చీలిపోయింది
- భవిష్యత్ లో రేవంత్ పార్టీ విడి వెళ్లిపోవచ్చు
- పిసిసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఓటును నేను నమోదు చేయిస్తా ..
- నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి

2 లో



నిజామాబాద్, బతుకమ్మ :దేశం లో ఎలక్షన్ కమిషన్ లో చీఫ్ కమిషనర్, ఇద్దరు కమిషనర్ ల మధ్య భిన్నభిప్రాయాల పై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపూరి కాంగ్రెస్ పార్టీ ని కార్నర్ చేసారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రం లో మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్నట్టు ఓట్ చోరికి నహి అపార్టీ నేత రాహుల్ గాంధీ ఆకల్ కి అన్నారు. దేశం లో ఎలక్షన్ కమిషన్ అన్నది సర్వ స్వతంత్ర సంస్థ అని గుర్తు చేసారు. చీఫ్ కమిషనర్ కు ఇద్దరు కమిషనర్ లకు సర్ పై భిన్నభిప్రాయాలు సాధారణం అన్నారు. ప్రజాస్వామ్యం లో అది సహజం అని కమిషనర్ లు తీసుకునే నిర్ణయాలు ఎలక్షన్ కమిషన్ అమలు చేసే విషయం కాంగ్రెస్ కు తెలియదు అన్నారు.


5 లో

### పాలమూరు జల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు మద్దతు తెలిపిన ప్రొ.కోదండరాం

### ఎస్టీ కోటా వైద్య విద్యార్థులకు
# కాళోజీ వైద్య వర్సిటీ షాక్

**37 మందికి ఎస్టీ కోటా వర్తించదంటూ గిరిజన సంక్షేమ శాఖ నివేదిక**
**వలస వచ్చిన ఎస్టీ కుటుంబాలకు తెలంగాణ రిజర్వేషన్ చట్టం వర్తించదని స్పష్టీకరణ**
**తొలి..రెండో దశల్లో సీట్లు పొందిన 9 మంది అలాట్‌మెంట్లు రద్దు**

నీట్ లో ర్యాంక్ లతో ఎస్టీ కోటాలో ఎంబిబిఎస్, బిడిఎస్ సీట్లను పొందిన ఇతర రాష్ట్రాల వలస కుటుంబాల విద్యార్థులకు కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం షాక్ ఇచ్చింది. 2026-27 విద్యా సంవత్సరంకు సీట్లు పోందిన 37 మంది పోరుగు రాష్ట్రాల విద్యా ర్థుల అడ్మిషన్ లను రద్దు చేసింది. తెలంగాణ ఎస్టీ రిజర్వేషన్ ప్రయోజనాలు పొందేందుకు అర్హత లేదని గిరిజన సంక్షేమ శాఖ గుర్తించడంతో 37 మంది అభ్యర్థులను ఎస్టీ కేటగిరీ నుంచి కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం తొలగించింది.

– వరంగల్, బతుకమ్మ

వీరిలో పలువురి కుటుంబాలు తెలంగాణేతర ప్రాంతాల నుంచి రాష్ట్రానికి వలస వచ్చినట్లు గిరిజన సంక్షేమ శాఖ పరిశీలనలో తేలిందని అధికారిక నివేదికలో పేర్కొంది.కుటుంబ మూలాలు, గత నివాస ప్రాంతాలు, తెలంగాణకు వలస వచ్చిన వివరాలు, రిజర్వేషన్ అర్హతకు సంబంధించిన నిబంధనలను పరిశీలించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎస్టీ రిజర్వేషన్ ప్రయోజనాలు వర్తించవని ఆ శాఖ తేల్చింది. ఈ మేరకు సెప్టెంబర్ 22న 37 మంది అభ్యర్థుల జాబితాను కాళోజీ వర్సిటీకి పంపింది. దాని ఆధారంగా 2026-27 ఎంబీబీఎస్/బీడీఎస్ కోటాలో వీరిని ఎస్టీ కేటగిరీలో పరిగణించకుండా ఓపెన్ కేటగిరీలో పరిగణించాలని వర్సిటీ ఉత్తర్వులు జారీ చేసింది.



2 లో

# రాష్ట్ర స్థాయి అస్మిత రోడ్ సైక్లింగ్ పోటీలు

### జండా ఊపి ప్రారంభించిన
## ఎంపీ అర్వింద్ ధర్మపురి

దేశంలో నిజామాబాద్ నుంచి అత్యధికంగా రిజిస్ట్రేషన్లు కావడం పార్లమెంట్ సభ్యునిగా అమితా నందాన్నిచ్చిందని అర్వింద్ ధర్మపురి అన్నారు. ఆదివారం ఇందూరు బైపాస్ రోడ్డులో ఖేలో ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అస్మిత రోడ్ సైక్లింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ అర్వింద్ ముఖ్య అతిథిగా పాల్గొని, జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఖేలో ఇండియా పోటీలకు నిజామాబాద్ నుండి అత్యధికంగా రిజిస్ట్రేషన్లు కావడం పట్ల హార్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ నుంచి దేశ, అంతర్జాతీయ క్రీడా పోటిల్లో పాల్గొన్న క్రీడాకారులు ఎన్నో పథకాలను సాధించారు అని గుర్తు చేశారు. క్రీడలను, క్రీడాకారులను కేంద్రప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, పోటీ దారులు ఓలంపిక్ పోటీలకు ఎదుగాలని ఆకాంక్షించారు.

– నిజామాబాద్, బతుకమ్మ



2 లో



2 లో

### జిల్లాలో ప్రశాంతంగా
# గణేష్ నిమజ్జనం

సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు

నిజామాబాద్ పోలీస్ కమిషనర్

## ఎస్టీ కోటా వైద్య విద్యార్థులకు

# కాళోజీ వైద్య వర్సిటీ షాక్

కర్ణాటక, మహారాష్ట్రతోపాటు అప్పటి ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర ప్రాంతాల నుంచీ తెలంగాణకు వచ్చిన ఎస్టీ కుటుంబాల వివరాలు నివేదికలో ఉన్నాయి.ఆయా కుటుంబాల పూర్వ నివాసం, వలస వివరాలను పరిశీలించిన తర్వాత సంబంధిత అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర ఎస్టీ రిజర్వేషన్ ప్రయోజనం వర్తించదని శాఖ పేర్కొంది. ఇక్కడే అసలు చిక్కు తలెత్తింది. సంబంధిత అభ్యర్థుల వద్ద తెలంగాణలో జారీ చేసిన ఎస్టీ ధ్రువపత్రాలు ఉన్నాయి. అయితే గిరిజన సంక్షేమ శాఖ తర్వాతి స్థాయి పరిశీలనలో వారి కుటుంబాల మూలాలు, వలస నేపథ్యం, రాష్ట్ర రిజర్వేషన్ అర్హతలను పరిశీలించింది. కేవలం ఎస్టీ ధ్రువపత్రం ఉండటం మాత్రమే కాకుండా.. తెలంగాణ రాష్ట్రంలో ఆ రిజర్వేషన్ ప్రయోజనం పొందేందుకు వర్తించే అర్హతలను కూడా పరిశీలించినట్లు నివేదికలో ఉంది. ఆ పరిశీలనలో అర్హత లేదని తేలడంతో వర్సిటీ ప్రవేశాల కేటగిరీని మార్చింది. ఎస్టీ రిజర్వేషన్ అర్హతను నిర్ధారించే క్రమంలో గిరిజన సంక్షేమ శాఖ తన నివేదికలో సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టు తీర్పులను కూడా ప్రస్తావించింది. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అనంతరం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వచ్చిన వారికి రిజర్వేషన్ ప్రయోజనాల వర్తింపు అంశాన్ని సంబంధిత న్యాయపరమైన నిర్ణయాల నేపథ్యంలో పరిశీలించినట్లు నివేదికలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 95ను కూడా నివేదికలో ప్రస్తావించింది. కాళోజీ వర్సిటీ ఉత్తర్వుల్లో ఇది సెప్టెంబర్ 3న జారీ చేసిన గత నోటీసుకు కొనసాగింపుగా పేర్కొంది. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సెప్టెంబర్ 22న మరో జాబితాను పంపించారు. అందులో తెలంగాణ ఎస్టీ రిజర్వేషన్ ప్రయోజనాలు పొందేందుకు అర్హత లేని 37 మంది అభ్యర్థుల వివరాలు ఉన్నాయి. వారి నీట్ యూజీ రోల్ నంబర్లు, ర్యాంకులు, పేర్లు, లింగం తదితర వివరాలను వర్సిటీ ఉత్తర్వుల్లో నమోదు చేసింది. అంటే తొలుత వైద్య ప్రవేశాల కోసం ఎస్టీ కేటగిరీలో పరిగణించిన అభ్యర్థుల అర్హతను తర్వాత గిరిజన సంక్షేమ శాఖ స్థాయిలో మరోసారి పరిశీలించారు. ఆ పరిశీలన అనంతరం అర్హత లేదని తేలిన 37 మందిని తాజాగా ఎస్టీ జాబితా నుంచి తొలగించారు. 37మందిలో 9 మందికి ఇప్పటికే తొలి, రెండో దశ కౌన్సెలింగ్‌లో ఎస్టీ కేటగిరీ కింద ఎంబీబీఎస్ సీట్లు కేటాయించారు. గిరిజన సంక్షేమ శాఖ తాజా నివేదిక నేపథ్యంలో ఆ తొమ్మిది మంది ఎస్టీ కేటగిరీ కింద ప్రవేశానికి అర్హులు కారని వర్సిటీ తేల్చింది. దీంతో వారికి కేటాయించిన సీట్లను రద్దు చేసింది. రద్దయిన 9ఎంబీబీఎస్ సీట్లను ఖాళీ సీట్లుగా పరిగణించనున్నట్లు కాళోజీ వర్సిటీ స్పష్టం చేసింది. మూడో దశ/మాప్‌అప్ దశ కౌన్సెలింగ్‌లో వర్తించే నిబంధనలు, మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ఈ సీట్లను కేటాయించనున్నారు. ఇక 37 మందినీ పూర్తిగా వైద్య ప్రవేశాల నుంచి తొలగించినట్లు వర్సిటీ ఉత్తర్వులు పేర్కొనలేదు. ఎస్టీ రిజర్వేషన్ నుంచి మాత్రమే తప్పించి.. వారి అర్హత, మెరిట్ ఆధారంగా ఓపెన్ కేటగిరీలో పరిగణించనున్నట్లు స్పష్టం చేసింది. ఈ వ్యవహారం ఇప్పుడు సర్టిఫికెట్ల పరిశీలన విధానంపైనా ప్రశ్నలు లేవనెత్తుతోంది. అభ్యర్థులకు తెలంగాణలోని అధికారుల నుంచి ఎస్టీ ధ్రువపత్రాలు జారీ అయిన తర్వాత.. వైద్య ప్రవేశాల దశలో గిరిజన సంక్షేమ శాఖ పరిశీలనలో వారి కుటుంబ వలస చరిత్ర బయటపడింది

# డీఎస్ ఆశయాలు కొనసాగిస్తాం

## డీఎస్ జయంతి వేడుకలో ఎంపీ ధర్మపురి అర్వింద్




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు, దివంగత డి. శ్రీనివాస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తా వద్ద గల డీఎస్ విగ్రహానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం లో డీఎస్ అభివృద్ధి విషయంలో ఐకాన్ గా ఉన్నారన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఆయన చేసిన డెవలప్మెంట్ ఫలాలు ప్రజల అనుభవిస్తున్నారు అని గుర్తు చేసారు. డీఎస్ ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యాక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,జాతీయ పసుపు బోర్డు అధ్యక్షులు పల్లె గంగారెడ్డి, కార్పొరేటర్ లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అస్మిత రోడ్ సైక్లింగ్ పోటీలు




ఈ సందర్భంగా సైక్లింగ్ క్రీడాకారులతో సెల్ఫీ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ , మేయర్ ఉమారాణి , రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లారెడ్డి , భూలోకం విజయ కాంత్ రావు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి , జిల్లా ఒలంపిక్ సంఘం మాజీ అధ్యక్ష కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి , బొబ్బిలి నర్సయ్య , సీనియర్ న్యాయవాది రాజేందర్ రెడ్డి , ఎస్ ఆర్ విద్యాసంస్థల డీజీఎమ్ గోవర్ధన్ రెడ్డి , నగర కార్పొరేటర్లు, 33 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ కా నహీ . . .

# రాహుల్ కి ఆకల్ చోరికా

చరిత్ర లో ఒకప్పుటి ఎలక్షన్ కమిషనర్ లుగా పని చేసిన టీఎన్ శేషన్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు అని, మాజీ కమీషనర్ ఎంఎస్ గిల్ కేంద్ర మంత్రి యూపిఏ ప్రభుత్వం లో పని చేయలేదా అని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ ఉనికి కోసం దేశం లో నీరసనలకు పిలుపు నీచ్చింది అని, అది దేశ ద్రోహ చర్యలకు వెనుకాడదు అని ఎంపీ అరవింద్ ఆరోపణలు చేసారు. రాహుల్ గాంధీ మొహం చూసి ఎవరు ఓట్లు వేయరు అని వారి పార్టీ లో నిరంకుశ విధానాలు వలన పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్ర, అస్సాం, ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ నేతలు పార్టీ ని విడి కొత్త పార్టీ లు పుట్టు కోచ్చాయాని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ లో డిక్టేటర్ షిప్ వలన సీఎం రేవంత్ రెడ్డి పార్టీ విడిపోవచ్చు అని ఎంపీ జోష్యం చెప్పారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఓటు లేదని నోటీసులు ఇచ్చిన వ్యవహారం పై ఎంపీ ఏద్దేవా చేసారు. ఎలక్షన్ కమిషన్ నియమించిన బీఎల్ఓ లు వచ్చినప్పుడు మహేష్ నిద్ర పోతూ ఉండవచ్చు అన్నారు. రాహుల్ గాంధీ కోరినట్టు రోహింగ్యలకు ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేయను కానీ భారతీయులకు మాత్రం ఓటు హక్కు ఇప్పిస్తాను అన్నారు. మహేష్ కుమార్ నిజామాబాద్ వాసి అని అతనికి తానే స్వయంగా ఓటు హక్కు ఇప్పిస్తాను అన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను

# ఆదర్శనంగా తీసుకోవాలి

### బొదిరే స్వామి

భీమ్ గల్, బతుకమ్మ :కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరనీయమని, ఆయన ఆశయాలను యువత ఆదర్శనంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బొదిరే స్వామి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని పద్మశాలీ తర్ఫ నెం.1 సంఘం భవనంలో మండల పద్మశాలి సంఘ కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ కొండ బాపూజీ తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన మహోన్నత నాయకుడని, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో బీసీ లు అంతా ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా ప్రచార కార్యవర్గం సభ్యులు కొండి రమేశ్ , జిల్లా కార్యదర్శి ఆరేపల్లి నరేందర్ , మండల అధ్యక్షులు కొండి గంగాధర్ కార్యవర్గ సభ్యులు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర బాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అనంతరావు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గణేష్ విగ్రహ ప్రతీష్టాపన నుండి నిమజ్జనం వరకు పండుగ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవడం సంతోషకరమని, సహకరించిన ప్రతి ఒక్కరికి పోలీసు కమిషనర్ సాయిచైతన్య కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ కమిషనరేటు పరిధిలో 5811 గణేష్ విగ్రహాలు ప్రతిష్టించడం జరిగిందని, ప్రతిష్టాపన అనంతరం భక్తులందరూ సాంప్రదాయం ప్రకారం 9, 11 రోజుల పాటు మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తదుపరి నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. దీనికి అన్ని మతాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించుకొని జయప్రదం చేయడం, నిమజ్జనం కోసం ప్రత్యేకంగా బాసర బ్రిడ్జి వద్ద కూడా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాసర , ఉమ్మెడ ఇవి కాకుండా మిగితా చాలా ప్రదేశాలలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వేడుకలు ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల ప్రతీష్టాపన, నిమజ్జనం వేడుకలు అన్నింటికి సార్వజనిక్ గణేష్ మండలి , విగ్రహ గణేష్ కమిటీలు , మజీద్ కమిటీలు, అన్నిమతాల ప్రజలు , ప్రతీ ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించారన్నారు. అదే విధంగా వివిధ శాఖల అధికారులు / సిబ్బంది ప్రత్యేకంగా రెవెన్యూ శాఖ, గ్రామ పంచాయతి మున్సిపాలటి , అబ్కారీ శాఖ, ఫైర్ సర్వీస్, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, గజ ఈతగాళ్లు అందరూ వారి సేవలను అందించారన్నారు. ఈ శుభ సందర్భంలో ప్రతీ ఒక్కరికి సీపీ సాయిచైతన్య కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పెద్ద దిక్కు






### బాపూజీని స్మరించుకోక పోతే తెలంగాణను అవమానించినట్లే
### మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

కమ్మర్‌పల్లి, బతుకమ్మ : తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పెద్ద దిక్కుగా నిలిచారని, ఆయన చేసిన సేవలు, త్యాగాలను ఘనంగా స్మరించుకోకపోతే తెలంగాణ సమాజం తనను తాను అవమా నించుకున్నట్లేనని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎవరూ ముందుకు రాని రోజుల్లోనే తన మంత్రి పదవికి తృణప్రాయంగా రాజీనామా చేసిన అసలైన ధీరశాలి, మొనగాడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. మలిదశ ఉద్యమ తొలినాళ్లలో నాటి సమైక్య పాలకుడు చంద్రబాబు నాయుడు కేసీఆర్ ని, టీఆర్ఎస్ పార్టీని తీవ్ర నిర్బంధాలకు గురిచేస్తూ అణచివేసే ప్రయత్నం చేశారని ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు. ఆ విపత్కర పరిస్థితుల్లో తెలంగాణ అనే పదం పలకడానికే ఎందరో భయపడిన సమయంలో, హైదరాబాద్‌లో ఉద్యమకారులు సమావేశమ వడానికి, పార్టీ కార్యాలయానికి ఎవరూ నిలువ నీడ ఇవ్వని తరుణంలో బాపూజీ ధైర్యంగా ముందుకు వచ్చారని తెలిపారు. తన సొంత నివాసమైన 'జలదృశ్యం'ను తెలంగాణ ఉద్యమానికి, టీఆర్ఎస్ పార్టీకి అప్పగించి ఉద్యమానికి కొండంత అండగా నిలిచారని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని అన్నారు. బాపూజీ ఆశీస్సులు, ప్రోత్సాహంతోనే నాటి ఉద్యమ రథసారథి కేసీఆర్ నేతృత్వంలో ప్రజలు కదిలివచ్చి స్వరాష్ట్రాన్ని సాధించుకున్న విషయాన్ని స్వయంగా కేసీఆర్ పలుమార్లు గుర్తుచేసుకున్నారని తెలిపారు. సాధించుకున్న తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. గత పాలకులు బడుగు, బలహీన వర్గాలను కేవలం మాటలకే పరిమితం చేస్తే, కేసీఆర్ హయాంలో అనేక సంక్షేమ పథకాలు, విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారని వేముల వివరించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ, తాము ఎల్లప్పుడూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి, వారి సమగ్ర అభివృద్ధికి నిరంతరం కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, బాపూజీ అభిమానులు, కమర్పల్లి మండల పద్మశాలి బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నషాముక్త్ యువత అనే సంకల్పాన్ని నెరవేర్చడంలో అందరూ సహకరించాలి






### అదనపు కలెక్టర్ భుజంగరావు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : వికసిత భారత్ కోసం నషాముక్త యువత అనే సంకల్పాన్ని నెరవేర్చడంలో ప్రతి ఒక్కరి సహకారాన్ని అందించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ,మేరా యువభారత్ సంయుక్త ఆధ్వర్యంలో నశాముక్త యువ సేవభారత్ 100 ఆదివారాల కార్యక్రమం లో భాగంగా రెండవ ఆదివారం నా ఆరోగ్యమే నా గర్వకారణం అనే నినాదంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) భుజంగరావు హాజరయ్యారు. ముందుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మేరా యువభారత్ నశాముక్త భారత అభియాన్ పురస్కరించుకొని సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై వారి వ్యక్తిగత జీవితాన్ని కోల్పోతున్నారని, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు లేని భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములమై కట్టుబడి ఉండాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరి కుటుంబం, స్నేహితులు, బంధువులు, పొరుగువారు, అందరూ మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఉత్తమ నైతిక విలువలను పాటిస్తూ మత్తు పదార్థాలు లేని జీవితాన్ని గడపాలని, సమాజంలోని ప్రతి ఒక్కరికి అవగాహన కలిగిస్తూ చైతన్యవంతమైన సాధికారత కలిగిన, అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రాజశ్రీ మాట్లాడుతూ యువతకు అందరికీ సాధారణ ఆరోగ్య పరీక్షలు, బిఎంఐ లెక్కించడం, హైటు, వెయిట్, బిపి నిర్ధారణ పరీక్షలు, టీబీ ఎంబీఏ నిక్షయమిత్ర నమోదు, ఎక్స్రే పరీక్షలు, రక్త పరీక్షలు, నశాముక్త భారతపై, మానసిక వ్యాధులపై అవగాహన కౌన్సిలింగ్, నిర్వహించామన్నారు. అదేవిధంగా మానసిక వ్యాధులు ఉన్నవారు టోల్ ఫ్రీ నెంబర్ 14416కు కాల్ చేసి జిల్లా సైకియాట్రిస్ట్ ద్వారా సలహాలు సూచనలు చికిత్స పొందాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మానసిక వ్యాధుల నిపుణులు డాక్టర్ విశాల్ మాట్లాడుతూ యువత భారతదేశానికి భవిష్యత్ తరాలకు గర్వకారణం అని ప్రపంచంలో ఏ దేశంలో లేనంత యువత భారతదేశంలో ఉన్నారని వీరి ద్వారానే భవిష్యత్తులో భారతదేశం అభివృద్ధి పదం వైపు నడుస్తుందన్నారు. పక్కన తీవ్రవాద దేశాల నుండి భారతదేశం లోకి యువతను మత్తుకు బానిస చేసేలాగా మత్తు పదార్థాలను గంజాయిని భారత దేశంలోకి రహస్యంగా చేరవేస్తున్నారని ప్రతి ఒక్క యువత అప్రమత్తంగా ఉండి మత్తు పదార్థాలకు గంజాయికి బానిస కాకుండా ఉండాలన్నారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి రమేష్ మాట్లాడుతూ స్మోకింగ్, డ్రింకింగ్, మత్తు పదార్థాలు, డ్రగ్స్, ఆల్కహాల్ లాంటి వ్యసనాలకు బానిసలైన ఎవ్వరైనా జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నిర్వహించే డి అడిక్షన్ సెంటర్ కి రిఫర్ చేయాలని ఉచిత చికిత్స అందిస్తున్నామని దీన్ని అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. నశాముక్త భారత అవగాహన కార్యక్రమం అనంతరం127 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా రక్త పరీక్షలు 69 మందికి, బిపి ,షుగర్ పరీక్షలు 98 మందికి, ఎక్స్రే పరీక్షలు 20 మంది విద్యార్థులకు, టీబీ ఎంబీఏ లో భాగంగా నిశ్చయిమిత్ర నమోదు 66 మంది విద్యార్థులు అయ్యారు. ఈ కార్యక్రమంలో జిజి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకన్న, డిటిసి ఓ డాక్టర్ దేవి నాగేశ్వరి,డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, డిపిఓ విశాల ఎస్సీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థినిలు, ఎస్సీ,బీసీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పిఆర్సీ డిఏలకు సంబంధించిన జీవోలను తక్షణమే విడుదల చేయాలి

### పిఆర్ టీయూ తెలంగాణా జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి డిమాండ్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ: . రాష్ట్రంలో త్వరలో జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించిన ప్రకటన వెలువడే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ముందుగానే చర్యలు చేపట్టి, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే పిఆర్సీ, డిఏ లకు సంబంధించిన జీవోలను విడుదల చేసి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నికల కారణంగా పీఆర్ సి, డీఏలకు సంబంధించిన ప్రతిపాదనలు వెనక్కి వెళ్ళిన సందర్భాలు ఉన్నాయని కావున సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం జాప్యం చేసే ధోరణి అవలంబించడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతారని పిఆర్టీయూ తెలంగాణ పక్షాన జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి డిమాండ్ చేశారు.




## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం

### కొండా లక్ష్మణ్ బాపూజీ కి భారత రత్న అవార్డు ను ఇవ్వాలి...
### బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి సందర్భంగా హనుమాన్ జంక్షన్ లోని విగ్రహాల పార్కు లో గల ఆయన విగ్రహానికి ఆదివారం బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్రోద్యమం లో గానీ, తెలంగాణ ఉద్యమం లోగాని కీలక పాత్ర పోషించారు. ఆయన తెలంగాణ జాతిపిత అని, ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ను ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బాండ్ పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు . కొండాలక్ష్మన్ బాపూజీ తెలంగాణ మలి దశ ఉద్యమం లో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన రథ యాత్ర లో మేము భాగస్వామ్యం అయినందుకు గర్విస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామ కృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, గౌరవ సలహాదారులు రమణ స్వామి, కొట్టూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణవాది, స్వాతంత్ర్య పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ కూరగాయల ఉమారాణి, అదనపు కలెక్టర్ భుజంగరావు, బీ.సి, పద్మశాలి కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు వినాయకనగర్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తుది శ్వాస వరకు అంకితభావం, నిజాయితీగా కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారు కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ పాల్గొన్నారని, చట్టసభల్లో గళమెత్తి తన పదవులను తృణప్రాయంగా వదులుకున్న త్యాగశీలి అని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, తెలంగాణ ప్రజల అభ్యున్నతిని కాంక్షిస్తూ కొండా లక్ష్మణ్ బాపూజీ కొనసాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయి కుమార్, పద్మశాలి, బీసీ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కు ఘన నివాళ్ళు

ఇందూర్ , బతుకమ్మ : స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతిని సందర్భంగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్ళర్పించారు. నగరంలోని భగత్ సింగ్ చౌరస్తా వద్ద మిర్చి కాంపౌండ్ ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కిషోర్, పోశెట్టి, దుబ్బా ప్రసాద్, రాజేశ్వర్, కీర్తి బాయ్, మిగతా సోదరులు పాల్గొన్నారు. మరో స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. జై భారత్, వివేకానంద యూత్ జిల్లా అధ్యక్షుడు, డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ డెలిగేట్, మాజీ సెక్రటరీ, కాంగ్రెస్ సీనియర్ రూపేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఐటిఐ వాకర్స్ ఇతర అసోసియేషన్‌లకు ఆదర్శంగా నిలవాలి

### అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ




నిజామాబాద్ సిటి, బతుకమ్మ:ఐ టీ ఐ వాకర్స్ ఇతర అసోసియేషన్ లకు అధర్శంగా నిలువాలని అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. నగరంలోని ఆదివారం ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హజరై కోత్త కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిఐ గ్రౌండ్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. వాకింగ్ గ్రూప్ రాజకీయం వైపు పోకుండా ఐకమత్యం గా ఉంటూ సమాజ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలన్నారు. బాడీ ఫిట్నెస్ ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చన్నారు. ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లాలోనే ఆదర్శ నిలిచిందన్నారు. వాకర్స్ అసోసియేషన్ సొంత డబ్బులతో సమాజసేవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు అభినందించారు. ఐటిఐ గ్రౌండ్ లో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కూరగాయల ఉమారాణి,నుడా చైర్మన్ కేశ వేణు,డిసిసి డెలిగేట్ భక్తవత్సలం నాయుడు,కార్పొరేటర్లు,జగదీష్ కులకర్ణి,మురళి,శ్రవణ్ రమేష్ గుప్తా,శ్రీనివాస్ రెడ్డి,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొండల పృథ్వీరాజ్,ప్రధాన కార్యదర్శి మోహన్ గైక్వాడ్,కోశాధికారి సీతారాములు,ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కోండాకు భారత రత్న ఇవ్వాలి



ఇందూర్, బతుకమ్మ:కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని ఆయన జీవిత గాథను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు కార్య దీక్షా పరుడు , బిసి ముద్దుబిడ్డ అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సంధర్భంగా జిల్లా కేంద్రంలోకొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిసి నాయకులు మాట్లాడుతూ... కొండా లక్ష్మణ్ బాపుజీ యొక్క జీవిత చరిత్ర కేవలం తెలంగాణకు పరిమితం కాకూడదని భారతదేశంలోని ప్రతి ఒక్కరికి తెలవాలి అని కోరారు, ఆయనను ఆదర్శంగా తీసుకుంటే ఎటువంటి కఠిన లక్ష్యాలను కూడా ఛేదించే ధైర్యం వస్తుందని నరాల సుధాకర్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట పటిమ మరో మహాత్మా గాంధీని తలపిస్తుందని అన్నారు. ఆనాడు స్వాతంత్రోద్యమంలో కానీ తెలంగాణ తొలి ఉద్యమంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో కానీ పాలు పంచుకుని ముందు వరుసలో ఉండి ఉద్యమాన్ని నడిపిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. తన ఇంటిని తెలంగాణ ఉద్యమాలకు పుట్టినిల్లుగా మార్చి ఎందరికో వేదికగా తన ఇంటిని మార్చిన గొప్ప మార్గదర్శి కొండాలక్ష్మణ్ బాపూజీ. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్,దర్శనం దేవేందర్,కరిపె రవిందర్,కొయ్యాడ శంకర్,నారాయణ రెడ్డి,చంద్రకాంత్,కోడూరి స్వామి,గంగాధర్,బాలన్న,దారం భూమన్న,అంకం రావు తదితరులు పాల్గొన్నారు

## మాదిగ ఉద్యోగులసంక్షేమ సంఘం అధ్యక్షుడు గా బాబా శ్రీనివాస్

ఇందూర్,బతుకమ్మ:మాదిగ ఉద్యోగుల,విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గా బాబా శ్రీనివాస్ (ఎడిఇ)ఎన్నికయ్యారు. ఆదివారం నిజామాబాద్ అర్ అండ్ బి గేస్ట్ హౌజ్ లో నూతన కార్యవర్గం (2026–2028 ) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బాబా శ్రీనివాస్,అసోసియేట్ అధ్యక్షుడుగా కేశపురం రమేష్ (టిచర్), ప్రధాన కార్యదర్శిగా ఎర్రోళ్ల శ్రీనివాస్ ( సోషల్ వెల్ఫేర్ ),కోశాధికారిగా తుడుము రాములు ( రిటైర్డ్ ), ఉపాధ్యక్షులుగా వి.సాయిలు , జె.గంగయ్య , సంయుక్త కార్యదర్శిగా కే గంగాధర్ , ఆర్గనైజింగ్సెక్రటరీగా టీ. నర్సయ్య , ప్రచారకార్యదర్శిగా ఈ రాజశేఖర్



లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోసీతయ్య, వినోద్ కుమార్, సిహెచ్



గంగాధర్ , కే రాజయ్య , ఎల్ ఎస్ రావు , మాలాద్రి పాల్గొన్నారు.

## విద్యార్థి వ్యతిరేక విధానాలను బలమైన విద్యార్థి ఉద్యమాలతో తిప్పికొట్టాలి

**పిడిఎస్ యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**
**ఎం.సుధాకర్**

ఇందూర్, బతుకమ్మ:కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి వ్యతిరేక విధానాలను బలమైన విద్యార్థి ఉద్యమాలతో తిప్పికొట్టాలని పిడిఎస్ యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సుధాకర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో పిడిఎస్ యూ,నిర్మాణం – పని విధానం" అంశంపై స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది. ఈ అంశంపై మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సుధాకర్ మాట్లాడుతూ,విద్యార్థుల సమస్యలను,శ్రేణులు నిరంతరం అధ్యయనం చేస్తూ,వాటి పరిష్కారం కోసం తగు కార్యాచరణ చేసి,ఉద్యమించాలన్నారు.. జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కోసం,ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో,హాస్టల్లల్లో మౌలిక సౌకర్యాల కొరత తీవ్రంగా ఉందన్నారు. వీటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. భగత్ సింగ్,జార్జిరెడ్డిల త్యాగాల పోరాట స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. విద్యార్థుల హక్కుల కోసం,వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే కాకుండా,ప్రజల సమస్యలను కూడా అధ్యయనం చేయాలన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాలకు మద్దతుగా నిలవాలన్నారు. పి.డి.ఎస్.యు శ్రేణులు ఇటు చదువుల్లోనూ,అటు ఉద్యమాల్లోనూ చురుకుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్క గణేష్,ఎల్. అనిల్,జిల్లా ఉపాధ్యక్షులు వైష్ణవి,నితిన్,జిల్లా సహాయ కార్యదర్శులు సృజన్




జిల్లా నాయకులు మున్నా, మని తేజ,దీపిక,సుష్మ శ్రావణి,సంజయ్, హేమాంజలి,అరవింద్, భాను,రేణుక,శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మకు అక్షర మాల..



కమ్మర్‌పల్లి,బతుకమ్మ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఉల్లాస్' కార్యక్రమంలో భాగంగా 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమాన్ని కమ్మర్‌పల్లి మండలంలో ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 1,250 మంది మహిళలు పరీక్షలకు హాజరయ్యారు. ప్రతి గ్రామానికి నిర్దేశించిన టార్గెట్ ప్రకారం 100 శాతం మహిళలు ఉత్సాహంగా పాల్గొని పరీక్షలు రాశారు.వయోజనుల్లో,ముఖ్యంగా మహిళల్లో నిరక్షరాస్యతను పూర్తిగా తొలగించి, ప్రాథమిక జ్ఞానం,డిజిటల్ నైపుణ్యాలను అందించడంలో అమ్మకు అక్షర మాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. మహిళలు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా పరీక్షల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది.



## విశ్వాజ్ఞ బ్రహ్మ స్వర్ణ సంఘం అధ్యక్షులుగా చేపూరి వెంకటస్వామి చారి



కామారెడ్డి, బతుకమ్మ:విశ్వాజ్ఞ బ్రహ్మ స్వర్ణ సంఘం అధ్యక్షులుగా చేపూరి వెంకటస్వామి చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విశ్వజ్ఞ చేపూరి వెంకటస్వామి చారి మాట్లాడుతూ విశ్వజ్ఞ బ్రహ్మ స్వర్ణ సంఘం అధ్యక్షులుగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు స్వర్ణకార సంఘం, పట్టణ స్వర్ణకార సంఘం, సువర్ణ కళాకారుల సంఘం, యువజన సంఘం సభ్యులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నాపై నమ్మకంతో అధ్యక్షులుగా చేసినందుకు నా వంతుగా కృషి చేస్తానని నాకు తోడుగా మీరు కూడా అందరూ ఉండాలని అన్నారు. నూతన ప్రధాన కార్యదర్శి ఉపేష్ చారి,కోశాధికారి పిర్గోజి శ్రీనివాస్ చారి,ఉపాధ్యక్షులు కనకంటి వంగల దుర్గాప్రసాచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాశ్వత గౌరవ అధ్యక్షులు ఉగ్రవాయి రాఘవుల చారి,శాశ్వత గౌరవ సలహాదారులు వంగాల శ్రీనివాస్ చారి,గౌరవ సలహాదారులు వంగాల పుండరీక చారి,కె లక్ష్మయ్య,వంగాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా 'అమ్మకు అక్షరమాల' ఉల్లాస్ పరీక్షలు

బిచ్కుంద,బతుకమ్మ:కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల పరిధిలో మహిళా సంఘాల సభ్యులకు 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ పరీక్షలు నిర్వహించడం జరిగింది.బిచ్కుంద మండలంలో మొత్తం 22 పరీక్షా కేంద్రాలలో 670 మంది మహిళలు ఎంతో ఉత్సాహంగా పరీక్షలు రాయడం జరిగింది. అని ఎపిఎం రవీందర్ తెలియజేశారు. చదువుకు వయసు అడ్డు కాదని నిరూపిస్తూ గృహిణులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని పరీక్ష రాశారు.ఈ సందర్భంగా ఏపీఎం రవీందర్ మాట్లాడుతూ, అక్షరాస్యత లేని ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమని, మహిళలు చూపిస్తున్న ఉత్సాహం అభినందనీయమని తెలిపారు. పరీక్షా కేంద్రాలను అధికారులు సందర్శించి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల సభ్యులు వివో ఏలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.



# పాలమూరు జల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు మద్దతు తెలిపిన ప్రొ.కోదండరాం

కల్వకుర్తి, బతుకమ్మ : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నీటిని దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నల్లగొండ జిల్లాకు తరలించాలనే ప్రభుత్వ ఆలోచనకు వ్యతిరేకంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని, స్థానిక జల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన సమితి ఆధ్వర్యంలో ఉల్పర నుండి కల్వకుర్తి వరకు చేపట్టిన పాదయాత్రలో ఆదివారం శాసనమండలి సభ్యులు, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొ.కోదండరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు, జల సాధన సమితి ప్రతినిధులతో కలిసి ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నీటిని దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నల్లగొండ జిల్లాకు తరలించాలనే ప్రభుత్వ ఆలోచన సరైంది కాదన్నారు. దశాబ్దాలుగా కరవుతో నష్టపోయిన మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఈ



తరలింపు ప్రతిపాదనలు ఉండటం సరికాదన్నారు. మొదట స్థానిక జిల్లాకు రావాల్సిన న్యాయమైన వాటా నీటిని అందించడంపైనే ప్రభుత్వం దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లాకు కూడా కచ్చితంగా సాగునీరు అందాలి, అయితే అందుకోసం ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని సమకూర్చేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలని ఆయన సూచించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం,



చంద్రసాగర్-అమ్రాబాద్ లిఫ్ట్, జూరాల-గట్టు ఎత్తిపోతల, వెల్టూరు-గోందిమల్ల బ్యారేజీ వంటి స్థానిక పెండింగ్ పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సాధించుకున్న 72 జీవో స్ఫూర్తితో తంగిడి సమీపంలో ఎత్తిపోతల నిర్మించి పశ్చిమ పాలమూరు రైతులకు సాగునీరు అందించాలన్నారు. ఏ ప్రాంత రైతుకు అన్యాయం జరగకుండా, అందరికీ సమన్యాయం చేసేలా ప్రభుత్వం సమగ్రమైన వ్యూహంతో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా కోరారు.

## మట్టిగణపతి నిమజ్జనం



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : శ్రీ రవితేజ యూత్ సొసైటీ గణేష్ మండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన అతిపెద్ద 54 అడుగుల మట్టిగణపతి విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని ఆదివారం జరిగింది. నగర మేయర్ ఉమారాణి పంచామృతలతో అభిషేకించారు. ఈ సందర్భంగా వాటర్ పైపుల ద్వారా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా రవితేజ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రావిజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ముఖ్య అతిథిలుగా డా. కిషోర్ రెడ్డి, డా.ప్రగతి, డా. సృజిల్ బాబు, డా.భాస్కర్ రెడ్డి తో కలిసి అందించారు. మొదటి బహుమతి ఎలక్ట్రిక్ టు వీలర్ గోపు హవిష్, రెండవ బహుమతి యశ్రుత,మూడవ బహుమతి ఐదు తులాల వెండి, వసంత నాల్గవ బహుమతి సైకిల్ వరుణ్ కుమార్, ఐదవ బహుమతి రైస్ కుక్కర్ లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నీలగిరి రాజు, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి సభ్యులు మహేందర్, దయసాగర్, చందు, జైపాల్,లోకేష్, అమిత్, రాష్ట్రపాల్, వినయ్,లక్ష్మణ్, రాము, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## రుద్రూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక...

రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలో ఆదివారం ప్రెస్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నూత్ పల్లి గణేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా శ్యాంసుందర్ పహాడే, ఉపాధ్యక్షులుగా లాల్ మహమ్మద్, ప్రధాన కార్యదర్శిగా భీమ్ రావు, సహాయ కార్యదర్శిగా సిరిగాది శేఖర్, కోశాధికారిగా సురాజ్ శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరి సహకారాలు ఇలాగే ఉండాలని, నా పైన నమ్మకంతో పెట్టిన ప్రెస్ క్లబ్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేశారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమం కోసం హెల్త్ ఇన్సూరెన్స్, హక్కుల రక్షణ కోసం ప్రభుత్వం తరపున పూర్తి సహకారం పొందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ ను ఫ్యామిలీ క్లబ్ లాగా సమాజంలో ఉండేటట్టు చేస్తానని వివరించారు. అనంతరం ఎన్నికైన వారికి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అశోక్, ఉమాకాంత్, లింగాల శంకర్, షేక్ గౌస్, శేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## వార్డు సభ్యురాలిని సన్మానించిన గౌడ సంఘం నాయకులు..



రుద్రూర్, బతుకమ్మ: రుద్రూర్ మండల 12వ వార్డు సభ్యులు వడ్ల అమృతను ఆదివారం గౌడ సంఘం నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం రుద్రూర్ అధ్యక్షులు మీసాల గోవింద గౌడ్, గౌడ సంఘం సభ్యులు జయశంకర్ గౌడ్, రాజా గౌడ్ బాలరాజు గౌడ్, లచ్చాగౌడ్ శ్రీకాంత్ గౌడ్, రామా గౌడ్, సాయగౌడ్ పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల మహిళలకు అక్షరాభ్యాస పరీక్షలు

ఏర్గట్ల మండలంలో ఐకెపి ఏపీఎం కుంట గంగాధర్





ఏర్గట్ల,బతుకమ్మ: కేంద్ర వయోజన విద్య కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అక్షరాస్యత పెంపొందిం చాలని లక్ష్యంతో ఆదివారం అమ్మకు అక్షరమాల పేరుతో ప్రత్యేక పరీక్ష నిర్వహించినట్లు మండల ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సుమారు 715 మంది మహిళలు అమ్మ కు అక్షరమాల పరీక్షకు హాజరై నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచులు వివిధ శాఖల అధికా రులు పర్యవేక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఐఏఎస్ ఆదేశాల మేరకు జిల్లా డిఆర్డిఏ పిడి సాయన్న నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని ఐకెపి ఆధ్వర్యంలో చేపట్టినట్లు ఏపీఎం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,ఐకెపి సిసి రవికుమార్,వివోఏ లు మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల..

కమ్మర్‌పల్లి,బతుకమ్మ:కమ్మర్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదివారం పర్యటించారు. ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కమ్మర్‌పల్లి, నర్సాపూర్, అమీర్‌నగర్, చౌట్పల్లి, బషీరాబాద్, హాసకొత్తూరు తదితర గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## అద్భుతంగా అమ్మకు అక్షరమాల

### ఉల్లాస్ విజయవంతం

మోర్తాడ్, బతుకమ్మ: మహిళలు చదువుకుంటే ఆర్థిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని వేల్పూర్ ఏపిఎం బత్తుల మాణిక్యం అన్నారు.నిరక్షరాస్యులైన మహిళలకు ఉన్నత విద్యను అందించాలని సెర్ప్ ఆధ్వర్యంలో అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వేల్పూర్ మండలంలో 1271 మంది నిరక్షరాశులకు పరీక్షలు నిర్వహించాలని లక్ష్యం ఉండగా 1288 మంది ఉల్లాస్ పరీక్ష రాసి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినట్లు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో సీసీలు మురళి, సాయన్న, సరళ, లక్ష్మి, సునీత, ఓబీ లు, వివో ఏలు, బుక్ కీపర్లు తదితరులు పాల్గొన్నారు.



# బద్దం గంగారంను పరామర్శించిన ఎంపీ ధర్మపురి అరవింద్

గత ఐదు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న బీజేపీ సీనియర్ కార్యకర్త బద్దం గంగారం గారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న ఎంపీ ధర్మపురి అరవింద్ గారు, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ బాల్కొండ నియోజక వర్గం ఇంచార్జి డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి గార్లతో కలసి వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులతో మాట్లాడి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు.ఇ కార్యక్రమంలో భీమ్ గల్ మండల అధ్యక్షులు ఆరే రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ యోగేశ్వర నరసయ్య, చెంగల్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ నాతి మోహన్ గౌడ్,సీనియర్ నాయకులు మూలిగే మహిపాల్,బద్దం సుజీత్,కొట్టాల అశోక్, పుప్పాల దినేష్, నీకేష్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు